క్లుప్తంగా

మున్సిపల్ కార్మికుల పనివేళలు మార్చాలి



వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వారి పనివేళలను మార్చాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పనివేళలను కుదించాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందునా కార్మికులకు ఎండదెబ్బ తగలకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు తిరుపతి, ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామస్వామి, దుర్గమ్మ, ఆవుల శ్రీనివాస్, ఇప్ప రవి, బూడిద తిరుపతి, ఆవునూరి లింగయ్య, నవీన్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

భీమారం: వేసవిలో దొంగతనాలు కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల దృష్ట్యా రాత్రివేళ ఆరుబయట పడుకుంటారని, ఆ సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎవరైనా బంధువుల ఇళ్లకి వెళ్లితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

వంశీకృష్ణకే సీపీఎం మద్దతు

చెన్నూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకే సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని సీపీఎం కార్యదర్శి సంకె రవి అన్నారు. చెన్నూర్ పట్టణంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం నాలుగు మండలాల సీపీఎం కార్యదర్శులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్‌తో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొడెంకి చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్మ పున్నం, ఉమారాణి, సిడం సమ్మక్క, బండారి రాజేశ్వరి, నగేశ్, శ్రావణ్, జమున పాల్గొన్నారు.

'సీఎంను విమర్శిస్తే ఊరుకోం'

శ్రీరాంపూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. నస్పూర్- శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నడిపెల్లి విజిత్‌రావుకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభజన విభాగం జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు, వడ్నాల రాజన్న, కొండ్ర లింగయ్య, కోయల్ కార్ శ్రీనివాస్, ధరణి మధు, కొప్పర్తి రాజం, గొట్టం తిరుపతిరెడ్డి, కొయ్యల కొమురయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అరుదైన గౌరవం

మందమర్రిరూరల్: సింగరేణి ప్రాంత బిడ్డ, కార్మిక నేత ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పదవిచ్చి గౌరవించిందని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు అన్నారు. మంగళవారం జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసి జనక్‌ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. జనక్‌ప్రసాద్‌కు మండలి చైర్మన్ పదవి ఇవ్వడంతో కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, నరేందర్, సూర్యనారాయణ, లక్ష్మణ్, భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జైపూర్: మండల పద్మశాలీ సంఘం, బీజేపీ మండల అధ్యక్షుడు బేద దుర్గప్రసాద్ కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా గ్రామాల నాయకులు, యువకులు, మహిళలు పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఫయాజ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

చెన్నూర్: పట్టణంలో శ్రీకళావేదిక, మంచిర్యాల జిల్లా రచయితల సంఘాల ఆధ్వర్యంలో శ్రీరంగం శ్రీనివాస్‌రావు 114వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. శ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షురాలు మామిడి అక్షిత, రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు మహేందర్, మేకల రామస్వామి, ఉపాధ్యాయులు దబ్బెట రాజమల్లు పాల్గొన్నారు.

'పది'లో ప్రభంజనం

• సత్తాచాటిన సర్కారు పాఠశాలలు • 10 జీపీఏ సాధించిన విద్యార్థులు • అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

భీమారం కేజీబీవీలో 100శాతం..



అనూష | జె. సౌమ్య | హెబ్సీబా

భీమారం: 'పది' ఫలితాల్లో కేజీబీవీ బాలికల విద్యాలయం 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్తెల రేష్మవి (9.3), సీహెచ్ అనూష, జె. సౌమ్య (9.2జీపీఏ) సాధించారు. బాలికలను పాఠశాల ప్రిన్సిపాల్ కనకలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో 99శాతం ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలకు చెందిన అసంపల్లి హెబ్సీబా 9.8 జీపీఏ సాధించింది.

లక్సెట్టిపేటలో...



వైష్ణవి

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల 'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన వైష్ణవి 10జీపీఏ, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలకు చెందిన చంద్రమౌళి, సచిన్ కుమార్, జెండావెంకటాపూర్ పాఠశాలకు చెందిన సాత్విక 9.8సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

నెన్నెలలో 89శాతం...



సితప్రజ్ఞాన్

నెన్నెల: 'పది'లో నెన్నెల మండల విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆవుడం, గుండ్ల సోమారం ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు వచ్చాయి. మండలంలోని ఐదు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఒక గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా పాఠశాలల నుంచి మొత్తం 204మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 181మంది పాసయ్యారు. 23మంది ఫెయిలయ్యారు. ఆవుడం జిల్లా పరిషత్ పాఠశాల నుంచి సితప్రజ్ఞాన్ 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాల నుంచి ఎం.వైష్ణవి 9.5, డి.హర్షిత 9.5 జీపీఏ సాధించి మండల సెకండ్ టాపర్లుగా నిలిచారు.

చెన్నూర్‌లో...



యశస్విని

చెన్నూర్: పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. చెన్నూర్ పట్టణంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 7 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మరో 4 పాఠశాలల్లో 97శాతం, 82శాతం ఫలితాలు సాధించారు. జిల్లా పరిషత్ బాల, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన యశస్విని 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. యశస్వినిని మండల విద్యాధికారి కొమ్మెర రాధాకృష్ణమూర్తి పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో...

బెల్లంపల్లి: మండలంలోని ఆకెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ పాసయ్యారు. కట్ల శ్రీనిష 9.2 జీపీఏ సాధించింది. గురుకులంలో 59 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వీరంతా ఉత్తీర్ణులయ్యారు. బి.మనోజ్ అనే విద్యార్థి 10 జీపీఏ సాధించాడు. బెల్లంపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 83శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాలో చదువుతున్న 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 25మంది బాలికలు పాసయ్యారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వసాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయం విద్యార్థులు 68మంది పరీక్ష రాయగా 67 మంది విద్యార్థులు పాసయ్యారు.

జన్నారంలో 92.37 శాతం



10 జీపీఏ సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్



కిష్టాపూర్ పాఠశాల విద్యార్థిని అభినందిస్తూ...



అభినందన్ తేజ | కౌశిక్ | అఖిల్

జన్నారం: పది ఫలితాల్లో జన్నారం మండలంలో 92.37శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 616 మంది విద్యార్థులకు గాను 569మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో విజయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ ఈశ్వర్‌కు 10 జీపీఏ పాయింట్లు, కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్కుసి రఘుకు 9.8 జీపీఏ పాయింట్లు, కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. విష్ణువర్దన్, గంగుల సాయి వర్దన్‌లకు 9.8జీపీఏ పాయింట్లు వచ్చాయి. బాదంపల్లి, చింతగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో తెలిపారు.

సత్తా చాటిన ప్రైవేట్ పాఠశాలలు..

మండల కేంద్రానికి చెందిన స్లేట్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది మందికి 10 జీపీఏ పాయింట్లు, సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రాఘవేంద్ర లిటిల్‌హాన్స్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ సంపత్‌కుమార్ తెలిపారు. వీటితో పాటుగా స్లేట్ హైస్కూల్, రాఘవేంద్ర లిటిల్‌హాన్స్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత శాతం సాధించాయి. 10 జీపీఏ పాయింట్లు సాధించిన రాఘవేంద్ర లిటిల్ హాన్స్ విద్యార్థులను జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ అభినందించారు.

పదిలో 'మిమ్స్' విజయకేతనం



సిరి వైష్ణవి | బి. మైత్రి | హర్ష నావేందర్



సాయి విలేఖ | ఎ. హాసిక | ఎస్ జస్విత

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ ప్లే అండ్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఆరుగురు విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించారు. టి. సిరివైష్ణవి 10/10, బి మైత్రి 10/10, హర్షనావెండర్ 10/10, సీహెచ్ సాయి విలేఖ 10/10, ఎ హాసిక 10/10, ఎస్ జస్విత 10/10 గ్రేడ్‌లు సాధించారు. 9.8 జీపీఏ ఏడుగురు విద్యార్థులు, 9.7జీపీఏ నలుగురు, 9.3 కంటే తక్కువ జీపీఏ 34మంది విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనివాస రాజు, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు,విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయులు అభినందించారు.

కొమ్మెర, సుద్దాలలో 100 శాతం



అమూల్య

చెన్నూర్‌రూరల్: మండలంలోని కొమ్మెర, సుద్దాల గ్రామాల్లోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలు వందకు వంద శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో రాధా కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు. పొక్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి గర్రెపల్లి అమూల్య 9.7జీపీఏ సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆస్నాద జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి కేదారీశ్వరి 9 జీపీఏ, సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి ఏ.మధుకర్ 9 జీపీఏ సాధించారు. కొమ్మెర జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి సాహితి 8.8 జీపీఏ సాధించగా, కిష్టంపేట జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి కె.సంతోష్ 8.7జీపీఏను సాధించారు.

హాజీపూర్‌లో...



అర్చన | ఏ.ఆకాశ్ | జాడి సాత్విక

మంచిర్యాలరూరల్(హాజీపూర్): పది ఫలితాల్లో హాజీపూర్ మండలం మెరుగైన ఫలితాలతో గుర్తింపు చాటింది. ముల్కల్ల 100శాతం ఫలితాలతో ముందు వరసలో ఉండగా, ఆ తర్వాత సబ్బెపల్లి 90 శాతం, దొనబండ 95.3 శాతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించి స్ఫూర్తిగా నిలిచారు. ముల్కల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మాటేటి అర్చన 9.8, సీహెచ్.స్నేహిత 9.2 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొమ్మ గణపతిరెడ్డి తెలిపారు. సబ్బెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.రిషీకుమార్ 9.7జీపీఏ సాధించి టాపర్‌గా నిలవగా ఎస్.అశ్విత 9.5, డి.సాత్విక 9.3 జీపీఏ సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి తెలిపారు.

కేజీబీవీ, గురుకులాల్లోనూ..

కర్ణమామిడిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం, గుడిపేటలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోనూ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. గుడిపేటలోని మహాత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో 71మంది పరీక్షలు రాసి 71మంది ఉత్తీర్ణులు కావడంతో పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించింది. పాఠశాలలో ఏ.ఆకాశ్ 9.8 జీపీఏ, ఎం.డీ.దనీశ్ 9.7జీపీఏ, పి.సంజయ్ 9.7జీపీఏ, బి.విష్ణువర్దన్ 9.7 జీపీఏ సాధించారు. కర్ణమామిడి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 32మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30మంది ఉత్తీర్ణులు కాగా 94శాతం ఫలితాల సాధనలో నిలిచింది. పాఠశాలలో జాడి సాత్విక 9.8జీపీఏ, లక్ష్మీప్రసన్న 9.7జీపీఏ, ఇందుప్రియ 9.7జీపీఏ సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న తెలిపారు.

మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థుల జయకేతనం



అమూల్య | హాసిని | వర్షిత

మంచిర్యాలటౌన్: టెన్త్ ఫలితాల్లో జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 7 ఎంజేపీ పాఠశాలలు (4 బాలురు, 3 బాలికలు) ఉండగా 486మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 485మంది ఉత్తీర్ణత సాధించి, 99.79 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. 7 పాఠశాలల్లో గుడిపేట బాలురు, లక్సెట్టిపేట బాలురు, చెన్నూర్ బాలురు, బెల్లంపల్లి బాలికలు, మందమర్రి బాలికలు, మంచిర్యాల బాలికల పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తాండూరు బాలుర పాఠశాలలో నలుగురు, బెల్లంపల్లి బాలికల పాఠశాలలో ముగ్గురు, మంచిర్యాల బాలికల పాఠశాలలో ముగ్గురు బాలికలు మొత్తం 10 మంది 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

జైపూర్‌లో 91శాతం...



ఆదర్శ

జైపూర్: పది ఫలితాల్లో మండలంలో 91శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 307 మంది పరీక్షలకు హాజరు కాగా 280మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జైపూర్, కోటపల్లి సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 94శాతం ఉత్తీర్ణత సాధించారు. 9.8 జీపీఏతో జైపూర్ గురుకులం, కోటపల్లి గురుకులం, కెజీబీవీలో చందన, ఆదర్శలు మండల టాపర్లుగా నిలువగా గురుకులాలకు చెందిన విద్యార్థులు 9.5, 9,3 జీపీలు సాధించి ప్రతిభ చాటారు. జైపూర్ హైస్కూల్లో సాయిచరత్ అనే విద్యార్థి 9.0జీపీఏ సాధించాడు.

వేమనపల్లిలో...



హర్షిన్‌బాను

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 41 మంది విద్యార్థులు చదువుతుండగా 12 మంది విద్యార్థులు 9.0 పై ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారు. ఎండీ హర్షిన్‌బాను 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అస్త అంజలి 9.5, గురుండ్ల శ్రీనిధి 9.5, కొట్రంగి రాజేశ్వరి 9.5, గొండె పున్నంచంద్రు 9.3, కొటారి రఘు 9.3, హన్మండ్ల సాయిచరణ్ 9.3, మానస 9.2, వశాక అంజలి 9.2, అంజన్న 9.2, శ్రావణి 9.2, జడగళ్ల అంజలి 9.0 జీపీఏ ఫలితాలు సాధించారు. మండలంలో నాలుగు పాఠశాలల్లో కలిపి 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 171 మంది ఉత్తీర్ణత సాధించారు.

కన్నెపల్లి టాపర్‌గా అభిలాష్



అభిలాష్

భీమిని: జెడ్పీహెచ్ఎస్ పాఠశాల భీమినిలో 38 మంది విద్యార్థులకు గాను 33 మంది పాసయ్యారు. వెంకటాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 12మందికి గాను 11మంది, వీగాంలో 13 మందికి గాను 12మంది, కేజీబీవీ భీమినిలో 31మంది గాను 30మంది ఉత్తీర్ణులయ్యారు. కన్నెపల్లి మండలంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 38మందికి గాను 35మంది, జన్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 26 మందికి 23 మంది, బొగుడగూడం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 18మందికి గాను 16మంది ఉత్తీర్ణత సాధించారు. మేరిమాత పాఠశాలలో 10మందికి గాను 10మంది, కన్నెపల్లి కేజీబీవీలో 25మందికి గాను 25మంది ఉత్తీర్ణత సాధించారు. కన్నెపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9.5 జీపీఏతో గోమాస అభిలాష్ మండల టాపర్‌గా నిలిచారు.

కోటపల్లి విద్యార్థుల ప్రతిభ



పుట్ట హన్సిక | ఇప్ప శ్రీనిధి | జశ్విత

కోటపల్లి: పదో తరగతి ఫలితాల్లో కోటపల్లి మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మోడల్ స్కూల్‌లో 89 మంది విద్యార్థులకు గాను 82 మంది విద్యార్థులు పాస్ కాగా 10 జీపీఏతో పుట్ట హన్సిక మండల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలిపారు. కోటపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 28 మంది విద్యార్థులకు 27 మంది విద్యార్థులు పాస్ కాగా, ఒకరు ఫెయిల్ అయినట్లు ఏస్‌వో హరిత తెలిపారు. మల్లంపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఇద్దరు విద్యార్థులు పాసయ్యారు. కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 58 మంది విద్యార్థులకు 47 మంది విద్యార్థులు పాస్ కాగా, 11 మంది ఫెయిలయ్యారు. కోటపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 15 మంది విద్యార్థులకు 9 మంది విద్యార్థులు పాస్, నక్కలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 13 మంది విద్యార్థులకు 9 మంది పాస్, పార్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 26 మంది విద్యార్థులకు 12 మంది పాస్, సిర్సా జెడ్పీహెచ్ఎస్‌లో 14 మంది విద్యార్థులకు 10 మంది పాస్, ఆన్నారం జెడ్పీహెచ్ఎస్ 17మంది విద్యార్థులకు గాను 13 మంది పాస్, దేవులవాడ జెడ్పీహెచ్ఎస్‌లో 40 విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు పాస్ అయినట్లు ఎంఈవో తిరుపతి రెడ్డి తెలిపారు.

కాసిపేటలో 86శాతం...

కాసిపేట: మండలంలో పది ఫలితాల్లో 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. మండలంలో మొత్తం 345మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 298మంది ఉత్తీర్ణులై 86శాతం నమోదు చేసినట్లు పేర్కొన్నారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన లక్ష్మీనివాస్ అనే విద్యార్థి 9.8జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ధర్మరావుపేటకు చెందిన వర్షిణి 9.3జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.

నస్పూర్‌లో...

నస్పూర్: మండలంలోని తీహల్‌పహడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 80 మంది పరీక్షకు హాజరుకాగా 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎస్.చరణ్‌తేజ 10/10 జీపీఏ సాధించగా హెచ్‌ఎం రామన్న విద్యార్థిని అభినందించారు. కస్తూరిబా పాఠశాలలో 29 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 27 మంది విద్యార్థినులు ఉతీర్ణత సాధించారు. డీ.సృజన 9.5, ఎస్.నిఖిత 9.3, పీ.శివనందిని 9.2 గ్రేడ్లు సాధించారు. వీరిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మౌనిక అభినందించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

మంచిర్యాలఅర్బన్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 21 మంది విద్యార్థులు 10 జీపీఏ, 9.8 జీపీఏతో 17 మంది, 9.7తో 22 మంది, 9.0 జీపీఏతో 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఏజీఎం రాజు, ప్రిన్సిపాల్ జోబిన్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో...

తాండూర్: మండల వ్యాప్తంగా 325మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 282 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులు వంద శాతం పాసయ్యారు. జ్యోతిభాపూలే గురుకుల విద్యార్థులు సూరం ప్రశాంత్, గుండు నిహీత్ గౌడ్, ఉగ్గేరాజు, వడ్నాల జయంత్ 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. అచ్చులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హరిచందన 9.7 జీపీఏ సాధించింది. ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

రాణించిన మందమర్రి విద్యార్థులు

మందమర్రిరూరల్: పది ఫలితాల్లో మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 87.67శాతం పాసయ్యారు. మోడల్ స్కూల్‌లో 98 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 98 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి తెలిపారు. కే నవదీప్, బి రిషిత వర్మ 10/10, బి. రోహిత్ వర్మ, కే. భార్గవి, ఎం చిన్మయి 9.8/10 సాధించారు. ఆరుగురు విద్యార్థులు 9.7/10, ముగ్గురు 9.5/10, ఏడుగురు 9.3/10,43 మంది 9/10 జీపీఏ సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 74మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54మంది విద్యార్థులు పాసయ్యారు. ఎంజేపీలో 76 మంది పరీక్ష రాయగా 76 మంది అంటే వంద శాతం పాసయ్యారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలిక)లో 76 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 75 మంది అంటే 99శాతం పాసయ్యారు. కస్తూరిబా పాఠశాలలో పది మంది విద్యార్థులు పరీక్ష రాయగా పది మంది పాసయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు జీఎం అభినందన

శ్రీరాంపూర్: పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన సింగరేణి పాఠశాల విద్యార్థులను జీఎం సంజీవరెడ్డి అభినందించారు. ఫలితాల్లో ఏ. లక్ష్మీ ప్రసన్న 10/10 జీపీఏ, యస్ నవ్య శ్రీ 9.8 జీపీఏ, అశ్విత 9.7 జీపీఏ, అభిజ్ఞ, సాయి, నందులు 9.7 జీపీఏలు సాధించారు. వారిని జీఎం పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్‌ఓటూజీఎం పురుషోత్తం రెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం (పర్సనల్) అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో...



సాయి శ్రీకర్ | బి.శ్రీజ | సాయిశ్రీ

దండేపల్లి: మండలంలోని మామిడిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అలిశెట్టి సహస్ర 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ద్వారక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.శ్రీజ 9.7, లింగాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన సాయి శ్రీకర్ 9.7 జీపీఏ సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలంలోని 9 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, మోడల్ స్కూల్ పాఠశాలలు కలుపుకొని మొత్తం 362 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 338 మంది ఉత్తీర్ణత సాధించడంతో మండలంలో పది ఫలితాలు ఉత్తీర్ణత శాతం 93.7 గా నమోదయ్యింది.

రెండు పాఠశాలల్లో వందశాతం..

మండలంలో 9 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, లింగాపూర్ మోడల్ స్కూల్ పాఠశాలల్లో లింగాపూర్ మోడల్‌స్కూల్, గూడెం, జెడ్పీ ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి, ఆదర్శంగా నిలిచారు.

సంక్షిప్త వార్తలు

నియామకం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని జన్మభూమి నగర్‌కు చెందిన పెండ్లి రాములు యాదవ్‌ను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ, జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మంగళవారం నియామక ఉత్తర్వులు అందించారు.

చెన్నూర్: పట్టణానికి చెందిన జాడి తిరుపతిని బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియామిస్తూ మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి నియామక పత్రాన్ని అందజేశారు. జాడి తిరుపతి చెన్నూర్ పట్టణంలో బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

చెన్నూర్: చెన్నూర్ గోదావరినది సమీపంలోని తాటివనంలో గల ఎల్లమ్మ ఆలయం నుంచి పారుపల్లి పాత రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని సర్వే చేయాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తహసీల్దార్ మల్లిఖార్జున్‌కు వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ తెలిపారు. త్వరలోనే సర్వే చేయించి స్థలాన్ని కేటాయిస్తానని తెలిపారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌కు సన్మానం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు జి. శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా మంగళవారం మంచిర్యాల టీఎన్జీవోస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, పాల్గొన్నారు.

ఘనంగా స్నాతకోత్సవం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం వేంపల్లిలోని ఎస్ఆర్‌కేఎం బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో మంగళవారం స్నాతకోత్సవం, ఫ్రెషర్స్ డే, వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ హరిచంద్రారెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యం అలరించాయి. కళాశాల అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, కరస్పాండెంట్ పి.తిరుపతిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కె.భాస్కర్‌రెడ్డి, గుండా సుధాకర్, ముఖేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

మంచిర్యాల: 9010299065, 9951602823

Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

తిరుపతి, ACO - 7997958206

మంచిర్యాల: సల్మాన్‌ఖాన్ - 7995855506

బెల్లంపల్లి: సంపత్ - 7036227114

టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899